రేఖా నెం. 3128/2011/ ఎ3

తే.12.01.2012 ది.విజయనగరం.

# ఎస్.సి., ఎస్.టి. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ కొరకు అనుబంధ నోటిఫికేషన్

కలక్టరు వారి కార్యాలయపు రేఖా నెం. 3128/2011/ ఎ3, తే.11.12.2011ది ద్వారా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ కొరకు తే.13.12.2011 దిన ఆంధ్రజ్యోతి తెలుగు దిన పత్రిక విజయనగరం జిల్లా లోకల్ ఎడిషన్ నందు ప్రచురించిన నోటిఫికేషన్ కు నిమిత్తం ఈ అనుబంద నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది. సదరు నోటిఫికేషన్ నందు పేర్కొనిన అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1, సాధారణ పరిపాలన శాఖ (సేవలు- ఎ) శాఖ, తే.02.01.2012 ది ద్వారా డైరెక్ట్ నియామకములు చేయుటకు వయో పరిమితిని 2 సంవత్సరములు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందున, ఉద్యోగార్థులకు అవకాశం కల్పించుట కొరకు అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 44 సంవత్సరములు నుండి 46 సంవత్సరములు గా పెంచబడినది అనగా తే. 01-07-2011 నాటికి 18 సంవ్వతరములు పూర్తి కాబడి 46 సంవత్సరములు లోపుగా ఉండవలయును.

పై విధంగా సవరించిన గరిష్ట వయోపరిమితితో అర్హత గల షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థుల నుండి తే.13.12.2011 దిన ఆంధ్రజ్యోతి తెలుగు దిన పత్రిక విజయనగరం జిల్లా లోకల్ ఎడిషన్ నందు ప్రచురించిన నోటిఫికేషన్ లో పేర్కొనిన ఖాళీలకు నిర్ణీత ప్రొఫార్మాలో ధరఖాస్తులు కోరడమైనది మరియు సదరు ప్రచురించిన నోటిఫికేషన్‌లో తెలిపిన ఇతర నిబంధనలలో ఎట్టి మార్పు లేదు.

ఇదివరలో దరఖాస్తు చేసుకొనని ఆభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇప్పుడు దరఖాస్తు చేసుకొనవచ్చును.

- ధరఖాస్తు తే. 28.01.2012 ది నాటికి నిర్ణీత ప్రొఫార్మాలో రిజిష్టరు పోస్టు ద్వారా మాత్రమే జిల్లా కలక్టరు, విజయనగరం వారికి మాత్రమే సమర్పించవలయును.
- ధరఖాస్తు కవర్‌పై **"Application for the post <u>SC,ST BACKLOG RECRUITENT</u>"** అని వ్రాయవలెను.
- దరఖాస్తు నిర్ణీత నమునా మరియు ఖాళీల వివరములు **NIC Website (<u>http://vizianagaram.nic.in</u>)**. అందుబాటులో ఉంచడమైనది.

//అసలుకు సరి అయిన నఖలు//

సం/- ఎమ్. వీరబ్రహ్మయ్య,
కలక్టరు/ జిల్లా మేజిస్ట్రేట్,
విజయనగరం జిల్లా.

కె. [signature] 17/01/12
పరిపాలనాధికారి

[signature] 17/1/12